ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24-03-2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ ఆసియా ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి సంప్రదింపులు, దౌత్యం ఎంతైనా అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2. ఇటీవలి అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతా పరిణామాల దృష్ట్యా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

3. రైలు బయలుదేరడానికి 72 రెండు గంటల కంటే ముందు రద్దు చేసిన టిక్కెట్లపై ప్రయాణీకుని నుంచి కేవలం కనీస ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తారని వైష్ణవ్ తెలిపారు.

4. వేగంగా మార్పు చెందుతున్న డిజిటల్ యుగంలోను ఆకాశవాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు.

-----------------------------------

**RS-PM WEST ASIA**

పశ్చిమ ఆసియా ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి సంప్రదింపులు, దౌత్యం ఎంతైనా అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై రాజ్యసభలో మాట్లాడుతూ, ఈ విషయంపై భారత్ వైఖరిని వివరిస్తూ, ఉద్రిక్తతలను తగ్గించడం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం వంటి అంశాలను భారత్

లేవనెత్తిందని మోదీ అన్నారు. పశ్చిమ ఆసియాలో సంఘర్షణ మొదలైనప్పటి నుండి, తాను గల్ఫ్ దేశాల నాయకులతో పాటు ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలతో కూడా టెలిఫోన్ సంభాషణలు జరిపినట్లు ప్రధానమంత్రి తెలిపారు.

**(బైట్ - నరేంద్ర మోదీ)**

సంప్రదింపులు, దౌత్యం ద్వారా ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడమే భారత్ లక్ష్యమని ప్రధానమంత్రి మోదీ అన్నారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం ఇప్పుడు మూడు వారాలకు పైగా కొనసాగుతోందని, ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని సృష్టించిందని మోదీ అన్నారు గత కొద్ది రోజులుగా ప్రపంచంలోని అనేక దేశాల నుంచి ముడి చమురు, ఎల్పీజీలతో నిండిన ఓడలు భారత్ కు చేరుకున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఎరువులు, చమురు, గ్యాస్ వంటి నిత్యావసర వస్తువులను తీసుకువచ్చే అన్ని ఓడలు  సురక్షితంగా చేరేలా చూడటానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధానమంత్రి అన్నారు.

**(బైట్ - నరేంద్ర మోదీ)**

గల్ఫ్ దేశాలలో దాదాపు కోటి మంది భారతీయులు  నివసించడం లేదా, పనిచేస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. వారి ప్రాణాలకు, జీవనోపాధికి భద్రత కల్పించడం కూడా  ఒక ప్రధాన ఆందోళన అని ఆయన అన్నారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచి మూడు లక్షల 75 వేల మందికి పైగా భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి వచ్చారని, ఇప్పటివరకు ఇరాన్ నుంచి సుమారు వెయ్యి మంది భారతీయులు వచ్చారని ప్రధానమంత్రి తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ మౌలిక  విలువలు బలంగా ఉన్నాయని, వేగంగా మారుతున్న పరిస్థితులను ప్రభుత్వం నిశితంగా  గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఏ పరిస్థితిలోనైనా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ప్రధానమంత్రి వారికి భరోసా ఇచ్చారు.

**NSD**

---------------------------

**EVE RAJANTH WEST ASIA MEET**

ఇటీవలి  అంతర్జాతీయ, ప్రాంతీయ భద్రతా పరిణామాల దృష్ట్యా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం  నిర్వహించారు.  పశ్చిమ ఆసియా సంఘర్షణ

నాలుగో వారంలోకి  ప్రవేశించడం, ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా జరిగే ప్రపంచ వాణిజ్య మార్గాలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న తరుణంలో ఈ సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు. రక్షణ పరికరాల సేకరణ, ఉత్పత్తితో పాటు, ఇప్పటికే ఉన్న పరికరాల నిర్వహణ వినియోగ యోగ్యతతో సహా, సరఫరా  వ్యవస్థ నిర్వహణపై ఈ పరిస్థితి ప్రభావాన్ని కూడా  సమీక్షించారు. దేశ సంసిద్ధతను మెరుగుపరిచేందుకు, కొనసాగుతున్న సంఘర్షణ నుండి నేర్చుకున్న కార్యాచరణ  సాంకేతిక పాఠాలను నిరంతరం అధ్యయనం చేయాలని  రాజనాథ్ సింగ్  ఆదేశించారు.

**NSD**

**--------------------------**

**SC-SCHEDULED CASTE STATUS**

హిందూ, సిక్కు, లేదా బౌద్ధ మతాలకు చెందిన వ్యక్తులు మాత్రమే షెడ్యూల్డ్ కుల అర్హతను పొందేందుకు అర్హులని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. క్రైస్తవ మతం వంటి ఇతర మతాలకు మారడం వల్ల షెడ్యూల్డ్ కుల హోదాను తక్షణమే, పూర్తిగా కోల్పోతారని కోర్టు స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వును సమర్థిస్తూ, ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారి, ఆ విశ్వాసాన్ని క్రియాశీలకంగా పాటిస్తే, వారిని ఇకపై షెడ్యూల్డ్  కులానికి చెందిన  వ్యక్తిగా పరిగణించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన దళిత వ్యక్తి షెడ్యూల్డ్ కులాలు  షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం కింద రక్షణ పొందలేరని న్యాయమూర్తులు పి. కె. మిశ్రా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం  తీర్పునిచ్చింది.

**NSD**

**--------------------------**

**DAY. VAISHNAW RAILWAY REFORMS**

ఈ  సంవత్సరం 52 వారాల్లో 52 సంస్కరణలు చేపట్టాలన్న భారతీయ రైల్వే సంకల్పంలో భాగంగా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో ఐదు సంస్కరణలను ప్రకటించారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, టిక్కెట్ల రద్దు,  రీఫండ్ నిబంధనలు,

రైలు ఎక్కే విధానంలో మార్పులు, ఉప్పు రవాణా, ఆటోమొబైల్ రవాణా, నిర్మాణ నాణ్యత రంగాలలో సంస్కరణలను మంత్రి ప్రకటించారు. టిక్కెట్ల రద్దు రీఫండ్ నిబంధనలలోని సంస్కరణలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, రైలు బయలుదేరడానికి డెబ్బై రెండు గంటల కంటే ముందు రద్దు చేసిన టిక్కెట్లపై ప్రయాణీకుని నుంచి కేవలం కనీస ఫ్లాట్ రద్దు ఛార్జీ మాత్రమే వసూలు చేస్తారని వైష్ణవ్ తెలిపారు. రైలు బయలుదేరడానికి డెబ్బై రెండు గంటల కంటే తక్కువ, 24 గంటల లోపు రద్దు చేసిన టిక్కెట్లపై, ఛార్జీలో 25 శాతం రద్దు ఛార్జీగా వర్తిస్తుందని ఆయన తెలిపారు.

**NSD**

---------------------------

**LS-FARMER INCOME**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా దేశంలోని రైతుల ఆదాయం గణనీయంగా పెరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ రోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ.... రైతుల ఆదాయం కేవలం రెట్టింపు కావడమే కాకుండా, అనేక సందర్భాల్లో మూడు రెట్లు, మరికొన్ని సందర్భాల్లో ఏకంగా ఎనిమిది రెట్ల వరకు పెరిగిందని చౌహాన్ పేర్కొన్నారు. గతంలో కేవలం 19 వేల 306 కోట్ల రూపాయలుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్‌ను, ప్రస్తుతం లక్షా 30 వేల కోట్ల రూపాయలకు పైగా పెంచినట్లు ఆయన తెలిపారు.

**NSD**

---------------------------

**DG - AIR**

వేగంగా మార్పు చెందుతున్న డిజిటల్ యుగంలోను ఆకాశవాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు. సంప్రదాయ రేడియో వార్తా ప్రసారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రత్యేకత చాటుకుంటుందని చెప్పారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో పార్ట్‌టైమ్ కరస్పాండెంట్స్, క్యాజువల్ న్యూస్ ఎడిటర్స్, న్యూస్ రీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్

న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ MS మహేష్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఆకాశవాణి తన కరస్పాండెంట్లకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి వృత్తి మెలకువలను పెంపొందిస్తుందని అన్నారు.

**S/B – DG – RAJIV KUMAR JAIN**

సోషల్ మీడియా ఒత్తిడితో వార్తలను తక్షణమే ప్రసారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా, విశ్వసనీయతను పోగొట్టుకోకుండా, ఆ సవాలును అధిగమించాలని రాజీవ్ కుమార్ జైన్ కరస్పాండెంట్లకు సూచించారు. తాము సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, నిర్ధారించుకోవాల్సిన బాధ్యత కరస్పాండెంట్లపై ఉందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,PIB హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ ,ఆకాశవాణి హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, క్లస్టర్ హెడ్ హరిసింగ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**S/B – DG –RAJIV KUMAR JAIN**

**DESK**

**----------------------**

**MIAMI OPEN**

టెన్నిస్ : మియామి ఓపెన్ టెన్నిస్‌లో, బెలారస్‌కు చెందిన అరీనా సబలెంకా చైనాకు చెందిన జెంగ్ క్విన్వెన్‌పై వరుస సెట్లలో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఒక గంట 25 నిమిషాల జరిగిన ఈ పోటీలో 6-3, 6-4 తేడాతో విజయం సాధించిన సబలెంకా, జెంగ్‌పై తన హెడ్ టు హెడ్ రికార్డును మరింత పటిష్టం చేసుకుంది. ఈ విజయంతో, సబలెంకా 15వ సారి WTA క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

**---------------------------**

**IMD-WEATHER**

వాతావరణం: రాబోయే రెండు రోజుల పాటు కేరళం, మాహేలలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. రేపటి వరకు ఆంధ్రప్రదేశ్, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తీరప్రాంత కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, ఉప

హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం ఈశాన్య రాష్ట్రాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ సంస్థ అంచనా వేసింది.

**NSD**

**--------------------------**

**VISHNU : SAPNA** **EPP**
**24.03.2026**
**RS-PM WEST ASIA**

Prime Minister Narendra Modi has pitched for dialogue and diplomacy to restore peace in the West Asia region. Speaking in the Rajya Sabha over the ongoing conflict in West Asia and explaining India's position on the issue, Mr Modi said, India has raised the issue of de-escalation and the reopening of the Strait of Hormuz. The Prime Minister said, since the conflict in West Asia, he held telephone conversations with the leaders of Gulf countries, as well as with Iran, Israel, and the United States.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi said, India's objective is to restore peace in the region through dialogue and diplomacy. He said, India has discussed the need for de-escalation and the reopening of the Strait of Hormuz. Mr Modi also said that the attacks on commercial vessels and obstacles to international navigation in the Strait of Hormuz are unacceptable. He said, India is continuously making efforts through diplomacy to ensure the safe movement of Indian ships even in this war environment. Mr Modi said, the ongoing war in West Asia has been continuing for more than three weeks now and has created a serious energy crisis across the world. He said, for India as well, this situation is a matter of concern as the trade routes are being affected due to this conflict. He said, it is disrupting the regular supply of essential commodities such as petrol, diesel, gas, and fertilizers. The Prime Minister said that in the last few days, ships loaded with crude oil and LPG have arrived in India from many countries of the world. He said, India is committed to ensuring the safe arrival of all ships carrying essential goods such as fertilizers, oil, and gas.

**(Byte - Narendra Modi)**

The Prime Minister said that nearly one crore Indians live and work in the Gulf countries. He said, ensuring the safety of their lives and livelihoods

is also a major concern for India. Mr Modi said that a large number of ships from around the world are stranded in the Strait of Hormuz, and many Indian crew members are on board these vessels. The Prime Minister said, since the beginning of the conflict, more than three lakh 75 thousand Indians have safely returned to India and around one thousand Indians from Iran so far.

The Prime Minister said that the government has consistently made efforts to reduce its dependency on other countries in every sector. He said, becoming self-reliant is the only viable path forward. Mr Modi highlighted that more than 90 per cent of India's trade is carried out on foreign ships therefore, the government has invested around 70 thousand crore rupees to promote the construction of Made in India ships. The Prime Minister said, India is also making its defence sector more resilient. He said that, due to its sustained efforts made over the past decade, India is now manufacturing most of its required weapons domestically. Mr Modi said that continuous efforts are being made to ensure that India faces minimal adverse impact of this crisis. He said, the fundamentals of India's economy are strong, and the government is closely monitoring the rapidly changing situation. Prime Minister Modi said, the government is working with a comprehensive strategy to address the short-term, medium-term, and long-term impacts of this crisis. He said, the government is making all efforts to ensure adequate availability of fertilisers for the upcoming sowing season. The Prime Minister assured farmers that the government is standing with them in every situation.

**(Byte - Narendra Modi)**

Yesterday, the Prime Minister apprised the Lok Sabha over the situation and the steps taken by the government for the safety of the citizens of the country. The Prime Minister had said that the government is ensuring smooth supplies of petrol, diesel, oil, gas and fertilizers. He informed the House that India has expanded its energy import sources from 27 countries to 41 countries over the past 11 years, thereby reducing dependence on any single region.

**<><>DIPENDRA/ANAND/1447**

## EVE RAJANTH WEST ASIA MEET

Defence Minister Rajnath Singh today stock of the West Asia situation and its effect on India's defence preparedness during a meeting with the Chief of Defence Staff, Service Chiefs, Defence Secretary, Secretary (Defence Production) and Chairman, DRDO in New Delhi. During the meeting, the Minister was briefed about the global and regional security scenario, the impact of a possible escalation of the ongoing conflicts on India as well as the challenges and opportunities presented by the current geopolitical situation. The impact of the situation on the supply chain management towards procurement and production of defence equipment, including maintenance and serviceability of existing equipment, was also examined. Mr Singh directed that operational and technological lessons of the ongoing conflict should be studied continuously in order to improve the country's preparedness. The Defence Minister added, we need to formalise a comprehensive integrated roadmap for the next decade factoring in the lessons learnt, challenges and opportunities going forward whilst ensuring Aatmanirbharta and operational readiness across all fronts.

Defence Minister Rajnath Singh today chaired a high-level review meeting in view of recent global and regional security developments. . The review comes as the ongoing West Asia conflict enters its fourth week, significantly disrupting global trade routes, particularly through the Strait of Hormuz. Chief of Defence Staff General Anil Chauhan, Air Chief Marshal Amar Preet Singh, Army Chief General Upendra Dwivedi, and Navy Chief Admiral Dinesh K. Tripathi attended the meeting. Defence Secretary Rajesh Kumar Singh, Secretary of the Department of Defence Research and Development (DDR&D) and Chairman of the Defence Research and Development Organisation (DRDO) Samir Kamat, and Secretary of the Department of Defence Production Sanjeev Kumar were also present.

## SC-SCHEDULED CASTE STATUS

The Supreme Court has ruled that only individuals belonging to Hindu, Sikh, or Buddhist faiths are eligible to claim Scheduled Caste status. The Court clarified that conversion to any other religion, such as Christianity, results in the immediate and complete loss of Scheduled Caste status. Upholding an order of the Andhra Pradesh High Court, the Supreme Court held that once a person converts to Christianity and actively professes and practices that faith, they can no longer be regarded as a member of a Scheduled Caste. A bench comprising Justices P. K. Mishra and Manmohan

further ruled that a Dalit individual who converts to Christianity cannot claim protection under the Scheduled Castes and Scheduled Tribes (Prevention of Atrocities) Act. The Court emphasized that this position is clearly established under the Constitution (Scheduled Castes) Order, 1950. According to the Court, the restriction under Clause 3 of the 1950 Order is absolute that any person who professes a religion other than Hinduism, Sikhism, or Buddhism ceases to qualify as a member of a Scheduled Caste, irrespective of their birth.

**DAY. VAISHNAW RAILWAY REFORMS**

Union Railways Minister Ashwini Vaishnaw today announced five reforms as part of Indian Railways resolve to undertake 52 reforms in 52 weeks this year in New Delhi. Briefing media in New Delhi, the Minister announced reforms in cancellation of tickets and refund rules, change of train boarding, salt transportation, automobile transportation, and quality of construction. Highlighting the reforms in cancellation of tickets and refund rules, Mr Vaishnaw informed that only minimum flat cancellation charge per passenger will apply to tickets cancelled in more than seventy two hours before the departure of the train. He added that 25 percent of the fare will be levied as a cancellation charge for tickets cancelled in less than seventy two hours and upto 24 hours before the train departure. Meanwhile, 50 percent refund will be given for tickets cancelled in less than 24 hours and upto eight hours before the train departure. Mr Vaishnaw said, no refund will be provided if the ticket is cancelled in less than eight hours before the scheduled departure. The Railways also announced that counter ticket cancellations can now be done at any railway counter nationwide.

**(BYTE- VAISHNAW)**

Highlighting the reforms in change of train boarding, Mr Vaishnaw informed that the boarding point can now be changed 30 minutes before the departure of the train. He added that previously the boarding point could only be changed before chart preparation of the train.

**(BYTE- VAISHNAW)**

The Minister also said that single stack and double stack wagons have been introduced for auto carriers. Announcing the improvement in the quality of construction, Mr Vaishnaw said that a clause of 20 percent 'similar nature of work' has been introduced in EPC contracts to ensure specific rail

expertise. He added that there will be fixed bid security of two percent to ensure only serious bidders in the bidding process. The Minister further added that bid capacity will be calculated for projects above 10 crore rupees.

**(BYTE- VAISHNAW)**

**MIAMI OPEN**

At the Miami Open Tennis, Belarusian Aryna Sabalenka continued her dominant run by reaching the quarterfinals with a straight-sets win over Chinese Zheng Qinwen. Sabalenka secured a 6-3, 6-4 victory in one hour and 25 minutes, extending her strong head to head record against Zheng. While Zheng showed flashes of brilliance, Sabalenka handled the pressure well and took control at key moments. With this win, Sabalenka reached her 15th consecutive WTA quarterfinal a milestone last achieved by Justine Henin between 2006 and 2008. Sabalenka will next face American Hailey Baptiste, who has reached her first WTA 1000 quarterfinal. Baptiste impressed again by defeating Jelena Ostapenko 6-3, 6-4, after previously upsetting Elina Svitolina. The 22-year-old has been in excellent form throughout the tournament, advancing without dropping a single set.

**LS-FARMER INCOME**

Union Agriculture Minister Shivraj Singh Chouhan has said the income of farmers in the country has increased significantly due to the sustained efforts taken by the Central government. Replying to supplementaries during Question Hour in the Lok Sabha today, Mr Chouhan said, incomes of the farmers have not only doubled, but in several cases have tripled and even increased up to eight times. He said, the agriculture budget, which was only about 19 thousand 306 crore rupees, has now been increased to more than one lakh 30 thousand crore rupees. He said that the food grain production in the country has increased by 44 per cent since 2014.

**(Byte - Shivraj Singh Chouhan)**

The Minister said that under the Pradhan Mantri Kisan Samman Nidhi, farmers are provided a financial assistance of six thousand rupees per year directly into their bank accounts.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast hot and humid weather over Kerala and Mahe for the next two days. The weather agency also predicted thunderstorms and lightning over Andhra Pradesh, Marathwada, Interior Karnataka, Coastal Karnataka, Madhya Maharashtra, Sub Himalayan West Bengal, Sikkim and Northeastern states till tomorrow.